# వ్యవసాయ రంగంలో జిల్లాకు రెండు జాతీయస్థాయి అవార్డులు

- వ్యవసాయ శాఖ , మత్స్య సంపద అభివృద్ధిలో మత్స్యశాఖకు గుర్తింపు



**మన బలగం, కరీంనగర్:**

వ్యవసాయ, మత్స్యశాఖ అభివృద్ధికి గాను కరీంనగర్ జిల్లాలో చేపడుతున్న వివిధ కార్యక్రమాలకు జాతీయస్థాయిలో రెండు అవార్డులు లభించాయి. "ఇండో అగ్రి", "సస్టైనబిలిటీ మ్యాటర్స్" సంస్థల ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో జరిగిన "సస్టైనబుల్ అగ్రికల్చర్ సమ్మిట్"లో ఈనెల 7న జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తరపున జిల్లా అధికారులు ఈ అవార్డులను అందుకున్నారు. రైతు సంక్షేమం కోసం సుస్థిర వ్యవసాయ విస్తరణ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నందుకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి ఈ అవార్డు దక్కింది. దేశవ్యాప్తంగా ఈ అవార్డుకు ఇద్దరు కలెక్టర్లు మాత్రమే ఎంపిక కాగా, వారిలో కరీంనగర్ కలెక్టర్ ఒకరు. మరో అవార్డు మత్స్య సంపద అభివృద్ధి, మత్స్యకారుల సంక్షేమానికి కరీంనగర్ జిల్లా లో అమలు చేస్తున్న పద్ధతులకు గాను జిల్లా మత్స్యశాఖకు లభించింది. వ్యవసా య శాఖకు వచ్చిన అవార్డును జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ నీలం వెంకటేశ్వర్ రావు, మత్స్యశాఖకు వచ్చిన అవార్డును జిల్లా మత్స్యశాఖ అధికారి డాక్టర్ విజయభారతి, న్యూఢి ల్లీలో జిల్లా కలెక్టర్ తరపున స్వీకరించారు. సుస్థి ర వ్యవసాయ విస్తరణలో కరీంనగర్ మోడల్

**జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో విజయవంతంగా అమలైన పద్ధతులు:**

ఎరువులకు ప్రత్యామ్నాయంగా 11, 652 హెక్టార్లలో పచ్చిరొట్ట సాగు, దీని ద్వారా 13,10 టన్నుల యూరియా ఆదా.

నేరుగా వరివిత్తే పద్ధతి ద్వారా 27,000 హెక్టార్లలో వరి సాగు; కూలీల కొరత తగ్గడంతో పాటు హెక్టారుకు రూ.10 వేల రైతుల ఆదా. నూతన వరి వంగడాల పరిచయం.12,640 హెక్టార్లలో భాస్వరం కలిగించే జీవన ఎరువుల వినియోగం. వాట్సాప్ గ్రూపుల ద్వారా రైతులకు పూర్తి సమాచారం. మత్స్య సంపద అభివృద్ధిలో విశిష్టత.

**జిల్లా మత్స్యశాఖ చేపట్టిన ముఖ్య చర్యలు:**

చెరువులు, కుంటలు, జలాశయాల్లో మత్స్య సంపద అభివృద్ధి. ఇతర జిల్లాల ప్రభుత్వ చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాలకు సీడ్స్ ఎగుమతి. మత్స్యకారుల అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్‌లో చేపల కొలనుల ఏర్పాటు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు చేప పిల్లల పెంపకంపై శిక్షణ, అవగాహన.

# 70 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



- రైతులకు అవసరమైనంత యూరియా అందజేస్తాం
- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

**మన బలగం, గన్నేరువరం:**

గన్నేరువరం రైతు వేదికలో మండలానికి చెందిన 70 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ.18 లక్షల 73 వేల విలువ గల చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియాకు ఎలాంటి కొరతలేదని తెలిపారు. అయినప్పటికీ బీఆర్ఎస్ నాయకులు యూరియా కొరత ఉందంటూ దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఆ పార్టీకి చెందిన కొందరు ఎరువుల దుకాణాల యజమానులను బెదిరించి, ఒక్కొక్కరు 30–40 బస్తాలు తీసుకెళ్లి కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని ఆరోపించారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, అవసరమైనంత ఎరువు ప్రభుత్వం అందజేస్తుందని హామీ ఇచ్చారు. సీఎంఆర్ఎఫ్ పథకం పేదల వైద్యానికి భరోసాగా నిలుస్తోందని ఎమ్మెల్యే చెప్పారు. నిరుపేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని, కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వం అని గుర్తుచేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సేవలు అందిస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, ఏఓ కిరణ్మయి, కాంగ్రెస్ మంవడల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, మాతంగి అనిల్, బొడ్డు సునిల్, చింతల శ్రీధర్ రెడ్డి, బుర్ర తిరుపతి గౌడ్, బద్దం సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# బండికి మద్దతుగా హైదరాబాద్‌కు బీజేపీ నాయకులు

**మన బలగం, గన్నేరువరం:**



ఫోన్ టాపింగ్ కేసులో సిట్ విచారణలో భాగంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ శుక్రవారం హైదరాబాదులోని దిల్కుషా గెస్ట్ హౌస్‌లో విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు మద్దతుగా గన్నేరువరం మండల బీజేపీ నాయకులు హైదరాబాద్ తరలి వెళ్లారు. బీజేపీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రయాణంలో సొల్లు అజయ్ వర్మ, ఎలేటి చంద్రారెడ్డి, పుల్లెల రాము, విలాసారం రామచంద్రం, పంబాల రాజశేఖర్, బండి తిరుపతి, అటికం రామచంద్రం, కాంతాళ రాజిరెడ్డి, కొంకటి సాయి గణేష్, సాయి దీపు, ఎల్ఐటి శేఖర్ రెడ్డి, కూన ప్రశాంత్, బద్దం సన్నీ రెడ్డి, నూనె రాజేందర్ రెడ్డి, సుంకరి శ్రీను, వడ్ల తేజ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కకు పొన్నం లేఖ


Ph: 040-29551953

D.O.Lr.No. 602(C)/M(T&BCW)/2025, Date: 08.08.2025

Smt Danasari Seethakka Garu,

Please find the enclosed representation of villagers Perkapally, Shivarampally & Sarvaipet of Saidapur mandal, Karimnagar district and they are requesting to construction of two culverts on road from Shingarayagandi to Sarvaipapanna gutta for their convenience.

Therefore, it is requested to examine the plea and do the needful.

With regards,

Yours sincerely,

(PONNAM PRABHAKAR)

To
Smt Danasari Anasuya Seethakka Garu,
Hon'ble Minister for PR&RD & RWS and
Women& Child Welfare,

**నిధుల విడుదల చేయాలని వినతి**

**మన బలగం, సైదాపూర్:**

కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని ఉమ్మడి పెర్కపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లగూడెం లింగరాయ గండి నుండి కొల్ల శివయ్య బావి వరకు మార్గ మధ్యంలో ఉన్న రెండు కల్వర్టులు పాడై రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకు నిధులు మంజూరు చేయాలని రైతులు స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన మంత్రి, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు లేఖ ద్వారా ఆ రెండు కల్వర్టుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. రైతుల విజ్ఞప్తికి తక్షణమే స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు, అలాగే నిధుల మంజూరులో సహకరించిన మంత్రి సీతక్కకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యాల మల్లేష్ యాదవ్‌తో పాటు గ్రామ రైతులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా మాజీ ఎంపీపీ వెంకటేష్ జన్మదినం



**మన బలగం, వేములవాడ:**

వేములవాడ మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ జన్మదిన వేడుకలు ఆయన స్వగ్రామం వట్టెంలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా పలువురు రాజరాజేశ్వర స్వామి ప్రసాదం అందించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రంగు వెంకటేష్ తన మద్దతుదారులు, శ్రేయోభిలాషులతో కలిసి కేక్ కోసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వట్టెంల, నూకలమర్రి, నమిలికొండపల్లి, ఫాజుల్ నగర్ గ్రామాల దళితులకు డప్పులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రోమాల ప్రవీణ్, పొన్నం సత్యం, గుర్రం తిరుపతి, నేదురి రమేష్, సోమినేని బాలు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# వింధ్యావ్యాలీలో ఘనంగా రాఖీ సంబరాలు



**మన బలగం, కరీంనగర్:**

జిల్లా కేంద్రంలోని మెహర్‌నగర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ముందస్తుగా రాఖీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికి ఒకరు రాఖీలు కట్టి, మిఠాయిలు పంచుకుని ఆనందాన్ని పంచుకున్నారు. పాఠశాల చైర్మన్ రామవరం లక్ష్మీ ప్రకాష్‌రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, మహిళల రక్షణలో ప్రతి ఒక్కరూ ముందడుగు వేయాలని సూచించారు. అన్న–చెల్లి అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగ ఆడపిల్లల భద్రతలో అన్నదమ్ముల బాధ్యతను గుర్తు చేస్తుందని అన్నారు. ఈ విలువలను చిన్న వయస్సు నుంచే విద్యార్థుల్లో నాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వింధ్యావ్యాలీ పాఠశాల వైస్ చైర్మన్ రామవరం పృథ్వీరావు, ప్రిన్సిపాల్ జి. ప్రశాంత్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.





# సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం

**ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ**

**మన బలగం, బెజ్జంకి:**

మానకొండూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో 50 మంది లబ్ధిదారులకు రూ.13.52 లక్షల విలువైన సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీఎం సహాయ నిధి పేదలకు వరమని, ప్రభుత్వం ఎల్లప్పుడూ లబ్ధిదారులకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా ముత్తన్నపేట గ్రామంలో రూ.18 లక్షలతో నిర్మించిన వాటర్ ట్యాంకును ప్రారంభించారు. అనంతరం కాంగ్రెస్ జిల్లా నాయకులు బైర సంతోష్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. ఎంఆర్పీఎస్ నాయకులు వికలాంగుల పెన్షన్ పెంపుపై ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్, మండల అధ్య క్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ చిలివేరు శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ జెల్ల ప్రభాకర్ యాదవ్, మాజీ సర్పంచ్లు చెప్యాల శ్రీనివాస్ గౌడ్, రావుల నర్సయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ అక్కరవేణి పోచయ్య, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు లింగాల శ్రీనివాస్, డైరెక్టర్లు పులి సంతోష్, మచ్చ కుమార్, కొంకటి రాములు పాల్గొన్నారు.

# బిర్లా ఓపెన్ మైండ్స్ స్కూల్‌లో విద్యార్థి పదవి స్వీకార వేడుక



**మన బలగం, కరీంనగర్:** బొమ్మకల్ బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో 2025–26 స్టూడెంట్ కౌన్సిల్ ఇన్వెస్టిచర్ కార్యక్రమం జరిగింది. స్కూల్ బ్యాండ్ మార్చ్ పాస్ట్‌తో ప్రారంభమైన ఈ వేడుకలో హెచ్ఓడీ మురళీధర్ ఎన్నికలు శాసనసభ వాతావరణంలో జరిగాయని తెలిపారు. ప్రిన్సిపల్ డాక్టర్ బబిత విశ్వనాథన్ నాయకత్వం, బాధ్యత, క్రమశిక్షణపై ప్రసంగించారు.హెడ్ బాయ్, హెడ్ గర్ల్, స్పోర్ట్స్ కెప్టెన్లు, హౌస్ కెప్టెన్లు, ప్రీఫెక్ట్లు బ్యాడ్జ్‌లు ధరించి ప్రమాణం చేశారు. చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి ప్రమాణం చేయించి, నైతికత, బృంద సమన్వయ ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అకడమిక్ ఆడిటర్ రహమాన్ వోటు ఆఫ్ థ్యాంక్స్ తెలిపారు. హసీబుద్దీన్ సమాజానికి బాధ్యతాయుత పౌరులను తీర్చిదిద్దడమే పాఠశాల లక్ష్యమని చెప్పారు.

# పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి కృషి

**టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ–రాజేందర్ రెడ్డి**



**మన బలగం, పాలకుర్తి:** పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ, ప్రముఖ హృద్రోగ నిపుణుడు డా. హనుమాండ్ల రాజేందర్ రెడ్డి దంపతులు తమ 43వ పెండ్లి వార్షికోత్సవం సందర్భంగా కుటుంబంతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. కుమారుడు రాజా రామ్మోహన్ రెడ్డి కూడా ల్గొన్నారు. రాజకీయ రంగప్రవేశం సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం ఆలయ ప్రాంగణంలో గెస్ట్ హౌస్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ నిర్మాణం పూర్తిగా స్వంత నిధులతో చేపడతామని, భక్తులకు విశ్రాంతి, వసతి కల్పించడమే లక్ష్యమని తెలిపారు. పాలకుర్తి అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని, నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండే సౌకర్యవంతమైన వసతి గృహం నిర్మాణం ద్వారా యాత్రికులకు ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో మీడియా పాత్ర కీలకం

**ఎస్సై బోయిని సౌజన్య**

**మన బలగం, బెజ్జంకి:**

బెజ్జంకి పోలీస్ స్టేషన్‌లో ముందస్తు రక్షాబంధన్ వేడుకలను ఎస్సై బోయిని సౌజన్య పాత్రికేయులతో కలిసి నిర్వహించారు. పాత్రికేయులకు రాఖీ కట్టి, స్వీట్లు పంచారు. మీడియా ప్రజలకు సమాచారం అందించడంలో, పోలీసులు చట్ట అమలులో, నేరాల నివారణలో కీలకమని ఆమె పేర్కొన్నారు. రెండు వర్గాలు పరస్పరం సహకరించాలి, అప్పుడు సమాజంలో శాంతి భద్రతలు నెలకొంటాయని తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్సై శంకర్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.




# యూరియా తిప్పలు

**మన బలగం, బెజ్జంకి :** మండలం లో యూరియా కొరత లేదని అధికారులు చెబుతున్నా, రైతులు మాత్రం బారులు తీరాల్సిన పరిస్థితి నెలకొంది. రెండు బస్తాల యూరియా కోసం రైతులు ఆరునుంచి ఎనిమిది గంటలు క్యూ లైన్‌లో నిలబడుతున్నారు. అ వ స రానికి తగినంత యూరి యా రాకపోవడంతో అందరికీ సరిపడా ఇవ్వలేకపోతున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు వేచి ఉన్నా అవసరం మేర ఇవ్వక పోవడంతో రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి యూరియా కొరత సమస్యను పరిష్కరించి, అందరికీ అవసరమైనంత యూరియా అందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

